**రిపోర్టర్లు కావలెను**

సలాం హైదరాబాద్ తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు బ్యూరో &స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జిలు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను.. సంప్రదించవలసిన నెంబర్ : 9100961569

SALAM HYDERABADD
VOICE OF TELANGANAA

# సలాం హైదరాబాద్

తెలుగు డిజిటల్ దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 108 సోమవారం 23-03-2026 పేజీలు : 6 వెల : 5/-

# ఇక్కడ గెలిచిన అభ్యర్థిని మంత్రిని చేస్తాం: సిద్దిపేట ప్రజలకు రేవంత్ రెడ్డి

- పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రులతో కలిసి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- సిద్దిపేటలో గెలిచిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తానని హామీ
- పామాయిల్ ఫ్యాక్టరీని కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట గడ్డపై సంచలన రాజకీయ హామీ ఇచ్చారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే, ఆ ఎమ్మెల్యేను నేరుగా మంత్రివర్గంలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. సిద్దిపేటలో జరిగిన రైతు మహోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా ఒకే కుటుంబం చేతిలో ఉన్న సిద్దిపేట రాజకీయాల్లో మార్పు తప్పనిసరని సీఎం పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, ఆ ఎమ్మెల్యేను మంత్రిని చేసే బాధ్యతను తాను, మంత్రులు దామోదర్ రాజనరసింహ, వివేక్ వెంకటస్వామి తీసుకుంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఒక్కోదానికి 3,500 చొప్పున మొత్తం 10,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఒక్కోదానికి 3,500 చొప్పున మొత్తం 10,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ ప్రభుత్వం నిష్పక్షపాతంగా పనిచేస్తుందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీపై వస్తున్న విమర్శలకు సీఎం బదులిచ్చారు. సిద్దిపేట రైతుల మేలు కోసమే ఫ్యాక్టరీని ఇక్కడే కొనసాగిస్తున్నామని, తలుచుకుంటే దానిని తన నియోజకవర్గం కొడంగల్‌కు తరలించుకునేవాడినని అన్నారు. కానీ, స్థానిక రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేశామని చెప్పారు. తాను ఎమ్మెల్యేల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టుల కోసం రైతులను భయపెట్టి భూములు లాక్కుందని, కానీ తాము నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల కోసం 98.5 శాతం మంది రైతులకు మెరుగైన పరిహారం

మిగతా 2లో



## ప్రధాని మోదీ మరో అరుదైన రికార్డు

- అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తిగా ఘనత
- ప్రభుత్వాధినేత హోదాలో ప్రధాని మోదీ 8,931 పనిదినాలు
- 2001 నుంచి 2014 మధ్యకాలంలో నాలుగుసార్లు గుజరాత్ సీఎంగా సేవలు
- సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలు

**ఢిల్లీ :** పార్లమెంట్‌లో జాతీయ భద్రతకు సంబంధించిన విషయాన్ని మాట్లాడాలని యత్నిస్తే తనను అడ్డుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనేవి తాను చెప్పే మాటలు కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడించారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం బయట మీడియాతో మాట్లాడిన రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. నరవణే రాసిన పుస్తకం పబ్లిష్ అయితే ప్రభుత్వ నేతలు మన సైన్యాన్ని ఎలా నిరాశపరిచారనే విషయాలు ప్రజలు తెలుసుకుంటారని రాహుల్

మిగతా 2లో



## అవమానాలు ఇక చాలు... రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీని వీడనున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి
- పార్టీలో అవమానాలు భరించలేకే ఈ నిర్ణయమన్న సీనియర్ నేత
- ఈ నెల 25న పార్టీకి రాజీనామా చేయనున్నట్టు వెల్లడి
- కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. “అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను“ అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు. తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. “నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి“ అని ఆయన కార్యకర్తలను కోరారు. జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు

- జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన
- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు
- జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన
- జైళ్లలో రద్దీ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదిక

దేశవ్యాప్తంగా జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఖైదీల రద్దీని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న వసతులపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా జైళ్లలో స్థితిగతులపై దాఖలైన పిటిషన్‌ను సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం, ఈ ఏడాది

మిగతా 2లో





2లో

## 'ఇంధన వనరులపై దాడులు చేస్తాం'-

## దిగొచ్చిన ట్రంప్.. భారత్‌కు అమెరికా గుడ్‌న్యూస్..




వాణిజ్యం సహా అనేక అంశాలపై ప్రధాని మోదీ, ట్రంప్ చర్చించారు. ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేస్తూ, “ప్రధాని మోదీ నా ప్రాణ స్నేహితులలో ఒకరు. ఆయన దేశానికి శక్తివంతమైన, గౌరవనీయ నాయకుడు. వాణిజ్యం, రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడం వంటి అనేక అంశాలపై మేము చర్చించాము“ అని అన్నారు. భారత్‌కు అమెరికా గుడ్‌న్యూస్ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై సుంకాలను 25% నుండి 18%కు తగ్గించారు. ఇప్పుడు భారతదేశం-అమెరికా మధ్య సుంకం కేవలం

మిగతా 2లో

## అమరావతిలో నివసించే వారు 20 ఏళ్లు ఎక్కువ జీవిస్తారు:

- సీఎం చంద్రబాబు
- గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్ ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు



2

## ఇక్రిశాట్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తెలంగాణ పరువు తీయొద్దన్న హరీశ్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాలుగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన ఇక్రిశాట్ ను అమెరికాకు చెందిన సంస్థగా సీఎం అభివర్ణించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కనీస వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడి తెలంగాణ పరువు తీయవద్దని హితవు పలికారు. ఈ మేరకు హరీశ్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు. 1972 నుంచి పటాన్‌చెరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గురించి కూడా సీఎంకు స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు.

SALAM HYDERABAD VOICE OF TELANGANAA
సలాం హైదరాబాద్
తెలుగు డిజిటల్ దినపత్రిక

సోమవారం23 మార్చి 2026

# ఇక్కడ గెలిచిన అభ్యర్థిని మంత్రిని చేస్తాం: సిద్ధిపేట ప్రజలకు రేవంత్ రెడ్డి ఆఫర్

ఇచ్చి ఒప్పించామని వివరించారు."ఒక్కసారి మార్పు చేసి చూడండి.. మంచి జరుగుతుందో లేదో మీకే తెలుస్తుంది" అని సిద్ధిపేట ప్రజలను కోరారు. చైతన్యవంతులైన ప్రజలు ఆలోచించి 2029లో కాంగ్రెస్‌ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో సిద్ధిపేట రాజకీయాలు మరింత వేడెక్కాయి.వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలోనూ కాంగ్రెస్ పార్టీ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. గెలిచిన కాంగ్రెస్ కు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రైతు భరోసా నిధులు తొలి విడతగా రూ.3,600 కోట్లు విడుదల చేశారు. అనంతరం సీఎం మాట్లాడారు.సిద్ధిపేటకు నిధులు భారీగా ఇచ్చా : గత పాలకులు విపక్షనేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారని, తాను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ, ప్రజల పట్ల వివక్ష చూపనని తెలిపారు. సిద్ధిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చానని అన్నారు. వివక్ష చూపే వ్యక్తినైతే, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని, ప్రజలు బీఆర్ఎస్‌కు రెండు సార్లు అధికారం ఇచ్చారు, తమకు రెండు సార్లు ఇస్తారని వెల్లడించారు. సిద్ధిపేట జిల్లాలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. వరి సాగు విస్తీర్ణాన్ని కేంద్రం సైతం తగ్గించాలని చెప్పిందని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని సీఎం రైతులకు సూచించారు. పామాయిల్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు.వివక్ష చూపే సీఎంను కాదు : పశ్చిమాసియాలో యుద్ధం వల్ల మనకు రాబోయే రోజుల్లో యూరియా కొరత వచ్చేలా ఉందని సీఎం తెలిపారు. రామగుండం ఫ్యాక్టరీ యూరియా అంతా మనకే దక్కేలా బీజేపీ ఎంపీలు సహకరించాలని కోరారు. ఎన్నికలు ఉన్నప్పుడే రాజకీయాలు చేద్దామని, ఎన్నికలు లేనప్పుడు ప్రాంతాల అభివృద్ధి కోసం పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ నేతల గురించి ఆలోచిస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుందని, ప్రజలకు ఇచ్చే నిధుల విషయంలో వివక్ష చూపే సీఎంను కాదని తెలిపారు. విపక్షాలు మూసీ పనులను అడ్డుకోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచే ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాం : నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులంతా ముందుకెళ్లాలని రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో ఒక్కో జిల్లా ఒక్కో పంటకు ప్రసిద్ధి అని, తెలంగాణ రాష్ట్రంలో సారవంతమైన భూములున్నాయని, కష్టపడే రైతులు ఉన్నారని తెలిపారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని నిర్ణయించామని, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని, ఒకప్పుడు సౌర విద్యుత్ వ్యాపారం అంబానీ, అదానీ వంటివారు చేసేవారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మహిళలతో సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేయించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచే ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టామని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్ కూడా పెడుతున్నామని వివరించారు.రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశాం : ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనుకంజ వేయటం లేదన్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని అన్నారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని తెలిపారు. వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని, రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు."వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలి. సిద్ధిపేట నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తా. గత పాలకులు ప్రతిపక్ష నేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారు. నేను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ ప్రజల పట్ల వివక్ష చూపను. సిద్ధిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చాను. వివక్ష చూపే వ్యక్తినే అయితే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని. ప్రజలు రెండుసార్లు మీకు అధికారం ఇచ్చారు. రెండుసార్లు మాకు ఇస్తారు."- రేవంత్ రెడ్డి, సీఎంరాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్ధిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల

# జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన - రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు

మార్చి 1 నాటికి జైళ్లలో ఉన్న ఖైదీల సంఖ్య, మంజూరైన సామర్థ్యం వంటి వివరాలను మే 18 లోగా అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని హోంశాఖ కార్యదర్శులను ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

జైళ్లలోని చిన్నారులకు అందుతున్న విద్య, ఆరోగ్య సదుపాయాలపై నివేదిక

మహిళా ఖైదీలతో పాటు వారితోపాటు ఉంటున్న చిన్నారుల భవిష్యత్తుపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఆయా చిన్నారులకు అందుతున్న విద్య, ఆరోగ్య సదుపాయాలపై స్పష్టత ఇవ్వాలని కోరింది. జైళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అమికస్ క్యూరీ అందించిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు జైళ్లలో పాలనా సంస్కరణలు అనివార్యమని అభిప్రాయపడింది. ఈ విచారణను సమర్థంగా పరిగణనలోకి తీసుకోవడానికి తాజా సమాచారం అందుబాటులో ఉండటం అత్యవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నమోదు చేసిన గణాంకాలు 2023 సంవత్సరానికి సంబంధించినవని తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలోనే ఈ కేసు తదుపరి విచారణను మే 26కు వాయిదా వేసింది.

"అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ అధికార పరిధిలోని అన్ని జైళ్లకు సంబంధించిన తాజా, సమగ్ర గణాంకాలతో కూడిన జైలు రికార్డులు పొందుపరిచాలి. ఈ అఫిడవిట్‌లో ప్రతి జైలు వారీ సామర్థ్యం, మొత్తం ఖైదీల సంఖ్య, ప్రతి జైలులో అధిక రద్దీ శాతం, రద్దీని పరిష్కరించడానికి ప్రతిపాదించిన చర్యలు, మహిళా జైళ్ల వివరాలు, మహిళా ఖైదీలు, వారితో పాటు వచ్చే పిల్లలకు అందించే విద్యా, వైద్య సౌకర్యాలు, మంజూరైన జైలు సిబ్బంది సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీలు, వాటిని భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు, అలాగే జైలు పరిపాలనకు సంబంధించిన అన్ని అనుబంధ అంశాలు ఉండాలి. 2026 మార్చి 1 నాటికి కటాఫ్ తేదీగా వివరాలను అందించాలి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మే 18 లోగా హోం సెక్రటరీతో అవసరమైన వివరాలతో కూడిన సమగ్ర అఫిడవిట్లను దాఖలు చేయాలి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి అందిన అఫిడవిట్ల కాపీలను సుప్రీం కోర్టు రిజిస్ట్రీ, ఏర్పాటు చేసిన అమికస్‌కు పంపుతుంది. వారు అందించిన గణాంకాలు, సమాచారాన్ని పరిశీలించి అమికస్ క్యూరీ ఒక సమగ్ర నివేదికను తయారు చేస్తారు."

--సుప్రీం కోర్టు

సోషల్ మీడియాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు ఆందోళన

మరోవైపు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన వీడియోలను ప్రజలు వెంటనే సోషల్ మీడియాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు శనివారం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యలు పారదర్శక విచారణకు ముప్పుగా మారతాయని చెప్పింది. నిందితుల వీడియోలు, ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాల్లో అప్‌లోడ్ చేసి, ప్రజల్లో పక్షపాత ధోరణిని సృష్టిస్తున్నారంటూ ఓ పిల్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

# అమరావతిలో నివసించే వారు 20 ఏళ్లు ఎక్కువ జీవిస్తారు: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటును 15 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా, అమరావతిని ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని, అక్కడ నివసించే వారు మిగతా వారికంటే 20 ఏళ్లు ఎక్కువ జీవించేలా అత్యుత్తమ వాతావరణం కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే ఏపీ రాజధానిలో జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉండేలా చూస్తామని చెప్పారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నగర అభివృద్ధికి తాను చేసిన కృషిని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "1990లలో ఇంటర్నెట్ కొత్తగా వచ్చినప్పుడు ఐటీ కంపెనీలను తీసుకురావడానికి ఎంతో శ్రమించాను. ఢిల్లీ వెళ్లి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం పెట్టాలని కోరాను. నాటి ప్రధాని వాజ్‌పేయితో చర్చించి టెలికాం సంస్కరణలు తీసుకువచ్చాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించాం. ట్రిపుల్ ఐటీ, నల్సార్, జీనోమ్ వ్యాలీ వంటివి నా కృషితోనే సాధ్యమయ్యాయి" అని వివరించారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని, భవిష్యత్తులో ప్రపంచ డేటా సెంటర్లన్నీ భారత్‌కే వస్తాయని జోస్యం చెప్పారు. ప్రస్తుతం హార్టికల్చర్, ఆక్వాకల్చర్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, గ్రీన్, సోలార్ ఎనర్జీని కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో తాము ప్రవేశపెట్టిన పీపీపీ విధానంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు, ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేసిన చంద్రబాబు, ఇకపై రాష్ట్రాన్ని వేగంగా ప్రగతి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు.

# 'ఇంధన వనరులపై దాడులు చేస్తాం

హర్మ్యూజ్ జలసంధిని 48 గంటల్లో తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేయడంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. అమెరికా కనుక తమ దేశ మౌలిక సదుపాయాలపై దాడి చేస్తే, తాము పశ్చిమాసియా ప్రాంతంలోని కీలక ఇంధన వనరులను తిరుగులేని రీతిలో ధ్వంసం చేస్తామని హెచ్చరించింది.

ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ గాలిబాఫ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, తమ దేశ విద్యుత్ కేంద్రాలు లేదా మౌలిక సదుపాయాలపై జరిగే ఏ దాడికైనా ప్రతీకారంగా, ప్రాంతీయ ఇంధన సదుపాయాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు.

"మా దేశంలోని విద్యుత్ కేంద్రాలు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న వెంటనే, ఈ పశ్చిమాసియాలో ఉన్న కీలక మౌలిక సదుపాయాలు, ఇంధన వనరులు, చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుంటాం. వాటిని తిరిగి కోలుకోలేని విధంగా ధ్వంసం చేస్తాం. దీనివల్ల చమురు ధరలు సుదీర్ఘకాలం పాటు భారీగా పెరిగే అవకాశం ఉంటుంది."

– గాలిబాఫ్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

ఇంతకు ముందు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్'లో ఇరాన్‌ను హెచ్చరిస్తూ ఓ పోస్టు పెట్టారు. "ఇరాన్ గనుక 48 గంటల్లోగా స్ట్రెయిట్ ఆఫ్ హర్మ్యూజ్‌ను పూర్తిగా తెరవకపోతే, అమెరికా వారి విద్యుత్ కేంద్రాలను ధ్వంసం చేస్తుంది" అని హెచ్చరించారు.

దీనిపై ఇరాన్ ఖాదం అల్-అన్బియా సెంట్రల్ హెడ్ క్వార్టర్స్ ప్రతినిధి ఇబ్రహీం జోల్ఫాఘరి ఘాటుగా స్పందించారు. "తమపై దాడి చేస్తే, ఇజ్రాయెల్‌లోని అన్ని విద్యుత్ కేంద్రాలు, ఇంధన, సమాచార సాంకేతిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటాం. అమెరికా స్థావరాలకు ఆశ్రయం కల్పించే దేశాల విద్యుత్ కేంద్రాలు కూడా మాకు లక్ష్యాలు అవుతాయి" హెచ్చరించారు. అంతేకాకుండా అమెరికన్ వాటాదారులు ఉన్న కంపెనీలను కూడా పూర్తిగా ధ్వంసం చేస్తామని జోల్ఫాఘరి వార్నింగ్ ఇచ్చారు. హర్మ్యూజ్ ప్రస్తుతం తమ నియంత్రణలోనే ఉందని, శత్రువులకు మాత్రమే అది మూసివేసి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా దాడులకు దిగితే, దెబ్బతిన్న ఇంధన మౌలిక సదుపాయాలు తిరిగి నిర్మించే వరకు జలసంధిని పూర్తిగా మూసివేస్తామని హెచ్చరించారు.

ఎఫ్-15ను కూల్చేసిన ఇరాన్

ఇంతకు ముందు, అమెరికాకు చెందిన ఎఫ్-15 ఫైటర్ జెట్‌ను కూల్చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. హర్మ్యూజ్ జలసంధి సమీపంలో ఎఫ్-15 ఫైటర్ జెట్‌ను ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే క్షిపణితో కూల్చిసినట్లు ఇరాన్ అధికారిక మీడియా టెహ్రాన్ టైమ్స్ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు పెట్టింది. హర్మ్యూజ్ జలసంధి సమీపంలో ఎఫ్-15 ఫైటర్ జెట్‌ను కూల్చటానికి ముందు ఇరాన్ దక్షిణ తీరంలో గుర్తించినట్లు తెలిపింది. అమెరికా విమానం చొరబాటును తమ గగనతల రక్షణ వ్యవస్థ విజయవంతంగా అడ్డుకున్నట్లు టెహ్రాన్ టైమ్స్ పేర్కొంది. ఫైటర్ జెట్‌ను కూల్చటానికి ముందు ట్రాక్ చేసిన క్లిప్‌ను పోస్టు చేసింది. హర్మ్యూజ్ జలసంధిని 48 గంటల్లో తెరవకుంటే ఇరాన్ విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ హెచ్చరిక తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై అమెరికా లేదా ఇజ్రాయెల్ ఇప్పటివరకు స్పందించలేదు.

శాంతియే అత్యుత్తమ ఔషధం!

మరోవైపు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయమనం పాటించాలని కోరారు. ముఖ్యంగా ఇరాన్, ఇజ్రాయెల్‌ల్లోని అణు శుద్ధి కర్మాగారాల సమీపంలో జరుగుతున్న దాడులు ప్రజారోగ్యం, పర్యావరణ భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుకే "అణు ప్రమాదాలకు దారితీసే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, అన్ని పక్షాలు సైనిక సంయమనాన్ని పాటించాలని" కోరారు. ఉద్రిక్తతలు తగ్గించడానికి "శాంతియే అత్యుత్తమ ఔషధం" అని ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రధాని మోదీ మరో అరుదైన రికార్డు- అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తిగా ఘనత

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మనదేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన రికార్డును ప్రధాని మోదీ ఆదివారం రోజు సొంతం చేసుకున్నారు. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలను అందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. మార్చి 22 (ఆదివారం) నాటికి గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకున్నారు. దీంతో పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలైంది.

దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా సేవలు

దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించిన రికార్డు నరేంద్రమోదీ పేరిట ఉంది. సీఎంగా సేవలు అందించే అవకాశం ఆయనకు నాలుగుసార్లు లభించింది. 2001 అక్టోబరు 7 నుంచి 2002 డిసెంబరు 22 వరకు, 2002 డిసెంబరు 22 నుంచి 2007 డిసెంబరు 22 వరకు, 2007 డిసెంబరు 23 నుంచి 2012 డిసెంబరు 20 వరకు, 2012 డిసెంబరు 20 నుంచి 2014 మే 22 వరకు నాలుగు దఫాలు ఆయన సీఎంగా వ్యవహరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన తొలి ప్రధానమంత్రిగానూ మోదీ నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన ఘన విజయాల్లో మోదీ పాత్రే కీలకం.

దేశ వికాసం కోసమే పనిచేశాను : మోదీ

ప్రభుత్వాధినేత హోదాలో 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 2025 అక్టోబరులో దేశ ప్రజలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు చెప్పారు. 2001లో గుజరాత్ సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, దేశ వికాసం కోసమే తాను పనిచేశానని ఆయన తెలిపారు. భీకర భూకంపం నుంచి గుజరాత్ రాష్ట్రం కొద్దికొద్దిగా కోలుకుంటున్న తరుణంలో తాను తొలిసారి గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశానని, అది చాలాపెద్ద పరీక్షా కాలమని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ సమయానికి గుజరాత్‌ను రాజకీయ అస్థిరత, సూపర్ సైక్లోన్ విపత్తు, దారుణమైన కరువులు కుదిపేశాయని చెప్పారు. ఈ సవాళ్లను చూసి, ఎలాగైనా గుజరాత్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని తాను లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన తెలిపారు. కొత్త ఆశ, కొత్త శక్తితో సీఎంగా తొలి టర్మ్‌లో పనిచేశానని మోదీ పేర్కొన్నారు.

అమ్మ సలహాలే నా ప్రజా జీవితానికి మార్గదర్శకాలు

పేదల కోసమే పనిచేయమని, ఎన్నడూ లంచం తీసుకోవద్దని తల్లి ఇచ్చిన సలహాలే తన ప్రజా జీవితానికి మార్గదర్శనాన్ని అందించాయని ప్రధాని మోదీ గతేడాది అక్టోబరులో తెలిపారు. తన పాలన వల్ల కరువు ప్రభావిత, ఆర్థిక బలహీన గుజరాత్ రాష్ట్రం సుపరిపాలనకు పవర్ హౌజ్‌గా మారిపోయిందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం పాలనాపరమైన, విశ్వాసపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ 2013లో తనను ప్రధానమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించిందని మోదీ తెలిపారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో భారత ప్రజలంతా కలిసి తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. గత 11 ఏళ్ల పాలనలో 25 కోట్ల మందికిపైగా దేశ ప్రజలను పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చానని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ప్రధానమైన ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందన్నారు. నారీ శక్తి, యువ శక్తి, రైతుల సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మోదీ పేర్కొన్నారు. దేశ రాజ్యాంగ విలువలకు బలమిచ్చే వికసిత భారత్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ప్రపంచం కోసమే అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌తో పోరాడుతున్నాయి: నెతన్యాహు

యావత్ ప్రపంచం కోసం అమెరికా-ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌తో పోరాడుతున్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. గత 48 గంటల్లో పౌరుల నివాసాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేసిందని నెతన్యాహు వెల్లడించారు. ప్రపంచాన్ని ఇరాన్ ప్రమాదంలో పడేస్తోందనడానికి ఈ దాడులే రుజువన్నారు. అదృష్టవశాత్తూ ఇరాన్ దాడుల్లో తమ దేశ పౌరులెవరూ చనిపోలేదని పేర్కొన్నారు. కానీ ఇరాన్ ఉద్దేశం సామాన్య పౌరుల్ని చంపడమేనని మండిపడ్డారు. తామూ దాడులు చేస్తున్నాం, కానీ ఇరాన్ పౌరులను లక్ష్యంగా చేసుకోలేదని గుర్తు చేశారు. ఇరాన్ పాలకులు, నేతలు, క్రిమినల్ గ్యాంగులనే టార్గెట్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌లోని అరద్‌లో ఇరాన్ క్షిపణి దాడి చేసిన ప్రాంతాన్ని బెంజమిన్ నెతన్యాహు ఆదివారం పరిశీలించారు. ఈ క్రమంలో ఇరాన్‌పై మండిపడ్డారు."4వేల కి.మీల దూరంలోని చాగోస్ దీవుల్లో ఉన్న అమెరికా- బ్రిటన్ సంయుక్త సైనిక గార్సియాపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఈ దాడులను చూస్తే ఐరోపాలోని స్థావరం డిగో వరకు చొచ్చుకుపోయే సామర్థ్యం ఇరాన్‌కు ఉందని తెలుస్తోంది. ఇది యావత్‌చాలా దూరం ప్రమాదకరం. ఇదే విషయాన్ని నేను మొదటి నుంచీ హెచ్చరిస్తూనే ఉన్నాను. ఇరాన్ ప్రపంచానికి సముద్ర, ఇంధన మార్గాన్ని అడ్డుకుంటోంది. అలాగే ప్రపంచం మొత్తాన్ని బ్లాక్‌మెయిల్అంతర్జాతీయ ప్రయత్నిస్తోంది. ఇరాన్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అంతర్జాతీయ సమాజం చేయడానికి ఇరాన్‌లో ఉగ్రవాద, మతోన్మాద పాలనను ముగించాలని అంతర్జాతీయ సమాజావికీం కావాలి. అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన పిలుపు కేవలం అమెరికా, ఇజ్రాయెల్ భద్రత కోసమే కాదు. అది అమెరికా మొత్తం భద్రత కోసం ఇచ్చిన పిలుపు. ప్రపంచ దేశాలు ఇక స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది."

-- బెంజమిన్ నెతన్యాహు, ఇజ్రాయెల్ ప్రధాని

ఇరాన్ పౌరులను లక్ష్యంగా చేసుకోలేదు : నెతన్యాహు

తమ దేశంపై శనివారం ఇరాన్ జరిపిన దాడులకు ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రతిస్పందిస్తోందని నెతన్యాహు తెలిపారు. అయితే ఇరాన్ పౌరులను తమ దేశం లక్ష్యంగా చేసుకోలేదని అన్నారు. "మేము రెండు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాన్ని పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం." అని నెతన్యాహు అభిప్రాయపడ్డారు.

కెన్యాలో చిక్కుకున్న లగ్జరీ కార్లు

ఇరాన్‌తో ఇజ్రాయెల్, అమెరికా కలిసి చేస్తున్న యుద్ధం ఎఫెక్ట్ దుబాయ్‌పై పడింది. జపాన్ నుంచి దుబాయ్‌కు చేరాల్సిన నాలుగు వేల లగ్జరీ కార్లు కెన్యా తీరంలో చిక్కుకున్నాయి. గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తున్న ఇరాన్ హర్మ్యూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపైనా ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో అనేక ఇంధన, సరకు రవాణా నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో దుబాయ్‌కు రావాల్సిన లగ్జరీ కార్లు కెన్యా తీరంలో ఉండిపోయాయి.

పర్యావరణంపై యుద్ధం ఎఫెక్ట్

మరోవైపు, పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం వల్ల పర్యావరణంలో కాలుష్యం పెరుగుతోంది. డ్రోన్లు, క్షిపణులు, బాంబు దాడులతో భారీగా కర్బన ఉద్గారాలు విడుదల అవుతున్నాయి. యుద్ధం మొదలైన 14 రోజుల్లోనే 50 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ వెలువడినట్లు క్లైమేట్ అండ్ కమ్యూనిటీ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. ఈ ఉద్గారాలతో పర్యావరణానికి 1.3 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు స్పష్టం చేసింది.

యుద్ధం మొదలైన 14 రోజుల్లో విడుదలైన విష వాయువులు ఓ దీవి ఏడాది పొడవునా విడుదల చేసే కాలుష్య ఉద్గారాల కంటే ఎక్కువని పరిశోధకులు తేల్చారు. 11 లక్షల కార్లను ఏడాది పాటు రోడ్లపై నడిపితే వచ్చే కాలుష్యం ఈ యుద్ధం వల్ల వచ్చిందని చెప్పారు. ఈ కాలుష్యం వల్ల యుద్ధం కొనసాగుతున్న ప్రాంతాల్లో ఆమ్ల వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హెచ్చరించారు. హర్మ్యూజ్‌లోని చమురు ట్యాంకర్‌లపై దాడుల వల్ల సముద్ర జలాలు కూడా విషపూరితమవుతాయని, దాని వల్ల జలచరాలు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతాయని వెల్లడించారు.

## ఇరాన్‌పై దాడులు జరిగినా.. అణు ముప్పు తొలగిపోలేదు: ఐఏఈఏ హెచ్చరిక

ఇరాన్‌పై జరిగిన సైనిక దాడుల వల్ల ఆ దేశ అణు కార్యక్రమానికి తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, అసలు ప్రమాదం మాత్రం తొలగిపోలేదని ఐక్యరాజ్యసమితి అణు పర్యవేక్షణ సంస్థ (ఐఏఈఏ) హెచ్చరించింది. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వలు, కార్యక్రమాన్ని పునర్నిర్మించుకునే సామర్థ్యం చెక్కుచెదరకుండా ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రఫెల్ గ్రాసీ ఆదివారం ప్రసారమైన ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు.

"దాడుల కారణంగా ఇరాన్ అణు కార్యక్రమం గణనీయంగా వెనక్కి వెళ్లిందనడంలో సందేహం లేదు. అయితే, ఈ సంఘర్షణ ముగిశాక కూడా మేము అనేక ప్రధాన సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని గ్రాసీ తెలిపారు. ముఖ్యంగా, ఇరాన్ వద్ద నిల్వ ఉన్న 60 శాతం శుద్ధి చేసిన యురేనియం అత్యంత ఆందోళనకరమని, అది శిథిలాల కిందైనా భద్రంగానే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దాడుల తర్వాత కూడా కొన్ని పరికరాలు పనిచేసే స్థితిలో ఉండవచ్చని, తమ ఇన్‌స్పెక్టర్లు (తనిఖీ అధికారులు) అక్కడికి వెళితే తప్ప నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయలేమని అన్నారు.సైనిక దాడుల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని తుడిచిపెట్టలేమని గ్రాసీ స్పష్టం చేశారు. "ఒకసారి నేర్చుకున్న విద్యను ఎవరూ మరచిపోలేరు కదా" అని వ్యాఖ్యానించారు. అణు కార్యక్రమాన్ని పునర్నిర్మించుకునే శాస్త్రీయ, పారిశ్రామిక పునాదులు ఇరాన్‌కు ఉన్నాయని, అత్యంత ఆధునిక సెంట్రిఫ్యూజ్‌లను ఎలా తయారు చేయాలో వారికి తెలుసని వివరించారు. ఇరాన్ విషయంలో తమకు గతంలోనే అనేక అనుమానాలు, సమాధానం లేని ప్రశ్నలు ఉన్నాయని గుర్తుచేశారు. "దాచుకోవడానికి ఏమీ లేకపోతే, మాకు చూపించండి" అని ఆయన ఇరాన్‌కు పరోక్షంగా సూచించారు.

SALAM HYDERABAD VOICE OF TELANGANAA
సలాం హైదరాబాద్
తెలుగు డిజిటల్ దినపత్రిక
సోమవారం23 మార్చి 2026

# ఘనంగా నల్ల పోచమ్మ తల్లి బోనాల జాతర

## - ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు సిజిఆర్

సలాం హైదరాబాద్ ప్రతినిధి - గుమ్మడిదల మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాలు, జాతర మహోత్సవం ఆదివారం భక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, సర్పంచ్ కొమ్ము శీను, మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, సాయి రెడ్డి, భాస్కర్ గౌడ్, జింక రమేష్, గోపాల్, దేవేందర్ రెడ్డి, రమేష్, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, సాయి గౌడ్, లక్ష్మణ్, రమణ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సలాం హైదరాబాద్ ప్రతినిధి -పవిత్ర రంజాన్ పండుగ మత సామరస్యానికి నిలువుటద్దమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ముగిసిన రంజాన్ వేడుకల సందర్భంగా ఆదివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే జిఎంఆర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వారికి ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనిషిలో సహనం, దాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ముస్లిం సోదరులతో కలిసి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పరస్పర గౌరవంతో సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్



హుస్సేన్, తుపాకుల రాజు, ఆంజనేయులు, ఫయాజ్, హర్షద్, సర్వర్, ముస్తఫా, జహీర్, ఫిరోజ్, షఫీ మైనారిటీ సోదరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి





## - ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

సలాం హైదరాబాద్ ప్రతినిధి బిజెపి పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. నాగులపల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ - 2026 ఉమ్మడి తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రశిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. కుల, మతం, లింగ బేధాలు లేకుండా బీజేపీ పార్టీ దేశ సమగ్రత కు పాటుపడుతుందన్నారు. శిక్షణ పొందిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలుగుతూ, ప్రజా సేవే లక్ష్యంగా పని చేయాలన్నారు. దేశం ముందు, కుటుంబం తరువాత అనే నినాదంతో ముందు వెళ్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ గా బీజేపీ అవతరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేందర్, శంబీ పూర్ రాజు, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మునిపాలిటీ అధ్యక్షులు రాంబాబు, ప్రశిక్షణ కో-కన్వీనర్లు మరియు వివిధ మోర్చాల పదాధికారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

## - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిద వర్గ సభ్యులు చుక్కా రాములు

## - భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని పటాన్ చెరు నుండి బీరంగూడ కమాన్ వరకు బైక్ ర్యాలీ





సలాం హైదరాబాద్ ప్రతినిధి:-భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి బీరంగూడ కమాన్ వరకు తలపెట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ భగత్ సింగ్ తన 23 సంవత్సరాల కాలంలోనే దేశ స్వాతంత్రం కోసం పోరాడిన దీరుడని గుర్తు చేశారు. 1907 సంవత్సరంలో జన్మించి, 1931 మార్చి 23న ఉరి తీయబడ్డాడన్నారు. అప్పట్లో మన దేశానికి వ్యాపారం చేసుకోవడానికి బ్రిటిష్ వాడు వచ్చి, మన దేశాన్ని పరిపాలిస్తున్న క్రమంలో తన చిన్నతనంలోనే బ్రిటిష్ వాడు చేస్తున్న పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడాడని గుర్తు చేశారు. ప్రజా భద్రత చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టాలు రెండు ఆనాడు ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి వచ్చాయని, వాటికి నిరసనగా భగత్ సింగ్ పార్లమెంటులో పొగబాంబు విసిరాడన్నారు. పొగ బాంబు వేసాక తమ భావాలను ప్రజానీకానికి చెప్పడం కోసం, ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదంతో దొరికిపోయాడని చెప్పారు. పార్లమెంటులో భారత ప్రజానీకం ఎవరు కూడా ప్రాణ నష్టం జరగకూడదని ఉద్దేశంతోనే పొగ బాంబు వేశాడని, భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ఆనాడు దేశ స్వాతంత్రం కోసం పోరాడినారాని దేశ స్వాతంత్ర పోరాటం జరుగుతున్న కాలంలో బ్రిటిష్ వారు అప్పటికే హిందువులు, మైనార్టీల పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేసే చర్యలకు బ్రిటిష్ ప్రభుత్వం పాల్పడిందని, భగత్ సింగ్ వీటిని వ్యతిరేకించాడన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మతాల, కులాల మధ్యన చిచ్చు పెడుతూ తమ పబ్బాన్ని గడుపు కొంటున్నారని విమర్శించారు. ఇప్పటికే ప్రపంచంలో అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ మీద పెద్ద ఎత్తున యుద్ధం చేస్తూ మారణ హోమం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. యుద్ధం విషయంలో మన దేశ ప్రధానమంత్రి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఈ యుద్ధంలో దాదాపు వేల మందికి పైగా సామాన్య ప్రజానీకం చనిపోయారని అంటే యుద్ధం యొక్క తీవ్రత ఎలా ఉందో ప్రజానీకం, మేధావి వర్గం ఆలోచించాలన్నారు. ఇరాన్ ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ లోని పాఠశాలపై బాంబులు విసరడంతో దాదాపు 1,000 మందికిపైగా విద్యార్థులు మృతి చెందడం పై ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉందన్నారు, ఆదాని,అంబానీల కోసమే మన దేశ ప్రధానమంత్రి పని చేస్తున్నారని, యుద్ధము జరుగుతున్న క్రమంలో యుద్ధనౌకలు విన్యాసాలు జరుగుతుంటే విశాఖపట్నం యుద్ధనౌకను మన దేశ సైనికులు కాపాడకుండా, శ్రీలంక యుద్ధనౌకను కాపాడి 100 మందిని రక్షించిందంటే, మన దేశం యొక్క విదేశాంగ విధానం ఎలా ఉందో దీనిని బట్టి అ ర్థమవుతుందని అన్నారు, మన దేశ విదేశాంగ విధానంలో అమెరికా తలదూర్చడడం ఏంటని ప్రశ్నించారు, మన దేశానికి గతంలో ఇరాన్ నుంచి పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరా అయ్యేదని, ప్రస్తుతం అమెరికా ఏది చెప్తే ట్రంప్ కనుసన్నల్లోనే మన దేశ ప్రధానమంత్రి నడుస్తున్నాడని విమర్శించారు. ఆనాడు భగత్ సింగ్ కూడా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడినాడని, భగత్ సింగ్ ఆశించిన ఆశయాలు కనుగుణంగా పోరాడాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అందుకోసం ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా ఉద్యమాలను మరింతగా బలపరచాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య ఏ మాణిక్యం, సిపిఎం పార్టీ పటాన్ చెరు డివిజన్ కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు, ఎండి వాజిద్ అలీ, పి పాండురంగారెడ్డి, బి పెంటయ్య, జి జార్జ్,బి. అర్జున్ సత్తిబాబు ఎస్ సురేష్ కుమార్, జే పోచయ్య, జయరాం, కరెంట్ రాములు,యాక రామచంద్రమూర్తి, సురేష్, కోనయ్య గారి వెంకటరామిరెడ్డి, నరసింహారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లపై సమావేశం



సలాం హైదరాబాద్ ప్రతినిధి -గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఈ నెల 27న నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి బాధ్యతలను విభజించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశముండటంతో సమన్వయంతో పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో దేవాలయ కమిటీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా నల్ల పోచమ్మ తల్లికి పూజలు

## - 18వ వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి

## - హాజరైన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నల్ల పోచమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి, యువకులు, పార్టీ నాయకులు, సీకేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణానికి రారండి

## - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


## - పటాన్ చెరు శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్





సలాం హైదరాబాద్ ప్రతినిధి:-శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 25 తేదీ నుండి 29వ తేదీ వరకు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం ఉదయం దేవాలయం ఆవరణలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రజలు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఐదు రోజుల పాటు వేద మంత్రోచ్ఛరణాల మధ్య భక్తుల జయ జయ ధ్వనాలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 27వ తేదీన వేలాది మంది భక్తుల సమక్షంలో అభిజిత్ లగ్న సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అర్చక స్వామి నరసింహచార్యులు, సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్




సలాం హైదరాబాద్ ప్రతినిధి:-అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు మల్లేష్, భాస్కర్ గౌడ్, కృష్ణ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో జరిగే మహానీయుల జయంతోత్సవాల జాతరను విజయవంతం చేద్దాం

**- డాక్టర్ పేట భాస్కర్ పిలుపు**

ప్రజా దండోర న్యూస్ / మోర్తాడ్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రానున్న ఏప్రిల్ మాసము లో నిర్వహించనున్న భారతదేశ బహుజన మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాల సందర్భంగా వారి జ్ఞాపకార్థం జయంతి ఉత్సవాల జాతరను నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పాదయాత్రలతో మహానీయుల చరిత్రను సమాజానికి తెలియజేయాలనే సంకల్పంతో ఉత్సహ కమిటీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సావేల గంగాధర్ వారి సహచరుల నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా మహానీయుల జయంతోత్సవ జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.




ఆదివారం మోర్తాడ్ లో జరిగిన ఉత్సవాల కమిటీ అధ్యక్షులు సావేల గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ చురుకైన బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంక్ష బలంగా ఉన్న కార్యకర్తలతో కూడిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల కమిటీ నాయకులను అభినందించారు. ఈ ఉత్సవాల కమిటీ కన్వీనర్ సావేల గంగాధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో సుమారు 90 గ్రామాలను కలుపుతూ పాదయాత్ర నిర్వహించనున్నట్లు నియోజకవర్గ కేంద్రం మధ్యలో ఉన్న మోర్తాడ్ మండలం నందు మహానీయుల జయంతి ఉత్సవాల జాతర కార్యక్రమం చేపట్టడం జరగనుందని ఇందుకు సంబంధించి బహుజనుల నుండి విద్యావంతలను మేధావులను యువకులను కుల సంఘాల పెద్దలను కలవడం వారిని ఆహ్వానించడం జరుగుతుందని గంగాధర్ స్పష్టం చేశారు.

ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు మామిడి రాజు, గైని థామస్, కొడాలి నర్సయ్య, ధర్మసమాజ్ పార్టీ నేత కాసుల సూర్య, కొడాలి నర్సయ్య ,జగిత్యాల జిల్లా నాయకులు శనిగారపు రాజేష్, చిట్యాల శివకుమార్, శనిగారపు చిన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ హామీలు అమలు చేయాలి బి ఆర్ ఎస్ యూత్ నేతల డిమాండ్

ప్రజాదండోర న్యూస్ / జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి / సురేష్ కొడిపెల్లి:జగిత్యాల: ఈ రోజు జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువ నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు ప్రకటిస్తున్నప్పటికీ, అమలులో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అమాయక ప్రజలను హామీల పేరుతో మోసం చేయడం ప్రభుత్వ అసలు విధానంగా మారిందని విమర్శించారు.
6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని యువ నేతలు అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కాలంలో గురుకుల పాఠశాలలు మంచి పేరు సంపాదించగా, ప్రస్తుతం అక్కడ వసతుల లేమి, తరచూ జరుగుతున్న ఘటనలు తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు.యువత సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. గత సంవత్సరం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ. 6000 కోట్లు, ఈ సంవత్సరం రూ. 5800 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ, ఒక్క యువకుడికైనా ఆర్థిక సహాయం అందలేదని



ఆరోపించారు. గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతను ఎంఆర్వో, ఎంపీడీఓ కార్యాలయాల చుట్టూ తిరగబెట్టి, అప్లికేషన్లు, ఇంటర్వ్యూల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ హామీ కూడా అమలు చేయలేదని, ఇది 'యువ వికాసం' కాదు 'యువతను మోసం చేసే పథకం'గా మారిందని తీవ్రంగా విమర్శించారు. గత సంవత్సరం ఇచ్చిన అప్లికేషన్లకు ముందుగా న్యాయం చేసి, ఆ తరువాత మాత్రమే కొత్త పథకాలపై మాట్లాడాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వం ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని, లేకపోతే ప్రభుత్వ పతనం జగిత్యాల నియోజకవర్గం నుంచే ప్రారంభమవుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షుడు చందు, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు నీలి ప్రతాప్, యోహాన్, భగవాన్, భూమేష్, కిషోర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి చొరవతో ఇందిరమ్మ కాలనీకి 'విద్యుత్' వెలుగులు

**ఒకే రోజులో స్తంభాల ఏర్పాటు బల్బుల బిగింపు**

ప్రజా దండోర న్యూస్ / వెల్గటూర్ ప్రతినిధి : వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విద్యుత్ కష్టాలకు తెరపడింది. కాలనీ వాసుల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పనులను పూర్తి చేశారు.
మంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ అధికారులు ఒకే రోజులో కాలనీకి అవసరమైన 5 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, లైన్లను లాగి విద్యుత్ బల్బులను కూడా అమర్చారు. ఈ పనులను ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు.
ఒకే రోజులో అంధకారం తొలగి కాలనీ వీధులు వెలుగులతో నిండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మరియు పనులను పర్యవేక్షించిన ఉపసర్పంచ్ ప్రతాప్ రావుకు వారు



కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు, పెద్దూరి భరత్ కుమార్, వెలగందుల సంతోష్, కొండ లక్ష్మీనారాయణ, పందిరి వెంకటేష్, మెరుగు ప్రవీణ్,గుమ్ముల తిరుమలేశ్, మహాలక్ష్మి కన్స్ట్రక్షన్ సూపర్వైజర్ పరంకుశం సాయి, రంగు మహేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కొల్వాయిలో భక్తి పరవశంలో బ్రహ్మోత్సవాల సన్నాహాలు

**సీతారామచంద్ర స్వామి**

**పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా**

ప్రజాదండోర న్యూస్ / జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి / సురేష్ కొడిపెల్లి :బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించగా, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కొల్వాయి గ్రామంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఉత్సవాలు శ్రద్ధాభక్తులతో నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.
మార్చి 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే




బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, వాహన సేవలు, రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణం నెలకొననున్నదని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.

## నాణ్యమైన విద్యతో పాటు సంస్కార బోధన అవసరం: ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్




ప్రజాదండోర న్యూస్ / జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి / సురేష్ కొడిపెల్లి :జగిత్యాల పట్టణంలోని రెడ్డి కార్యాలయ భవనంలో నిర్వహించిన ఆల్ఫోర్స్ శివవీధి ఈ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉండేందుకు తల్లిదండ్రులు, గురువులు వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మంచి లక్షణాలు, సద్గుణాల పట్ల విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరమార్శించిన మంత్రి అడ్లూరి



ప్రజా ధండోర న్యూస్ / ఎండపెల్లి మండల ప్రతినిధి :ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాటి జగన్మోహన్ రెడ్డీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాద పడుతుండంతో ఆదివారం రోజున పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, సర్పంచ్ లు కొంగల జగదీశ్వర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ఏఎంసి డైరెక్టర్లు మైపాల్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్, గుండాటి సందీప్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, బోరకుంట రాజయ్య, ముచర్ల కొమురయ్య, అల్లే శ్రీను, దుట శ్రీను ఎలుక నాగపెల్లి జువ్వ అశోక్, గాజుల విజయ్, సోమిశెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నె జితేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ు

## దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

**-దంత వైద్యురాలు వనిత**

**మల్లన్నపేటలో ఉచిత దంత వైద్య శిబిరం**




ప్రజా దండోర న్యూస్ / జగిత్యాల, మార్చి 22:దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని జగిత్యాలకు చెందిన సృజన డెంటల్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్. వనిత అన్నారు. జగిత్యాల జిల్లా
గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో డా. సృజన డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వనిత ఉచిత దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజలకు దంత పరీక్షలు చేసి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.
ఈ శిబిరానికి సుమారు 100 మంది ప్రజలు దంత వైద్య సేవలకు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు.ఈ సందర్భంగా వైద్యులు వనిత మాట్లాడుతూ ప్రతిరోజూ దంత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మరింతగా నిర్వహించేందుకు నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ - మల్లారెడ్డి , నాయకులు అవారీ చందు,కడమండ వెంకటి,గ్రామ యువకులు,ప్రజలు, మాన్‌కైండ్ ప్రతినిధి దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో మాజీ ఏఎంసీ చైర్మన్‌ల పత్రికా సమావేశం




ప్రజాదండోర న్యూస్ / జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి :రాయికల్ మండల కేంద్రంలో ఆదివారం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఊవీజ) చైర్మన్‌లు నిర్వహించిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు యూరియా, విత్తనాల సరఫరా సక్రమంగా చేయలేదని, రైతులు ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో నిలబడే దుస్థితి ఏర్పడిందని తెలిపారు. యూరియా కోసం చెప్పులు లైన్‌లో పెట్టి కొట్టుకునే స్థాయికి రైతులు దిగజారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు రుణమాఫీ అమలు చేయలేదని, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అలాగే రైతు బంధు డబ్బులు ఇప్పటివరకు చెల్లించకపోవడం, రైతు భరోసా కింద బోనస్ ఇవ్వకపోవడం ద్వారా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ₹2500 ఆర్థిక సహాయం, స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా మోసం చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్‌లు ఎలగందుల ఉదయ శ్రీ, మారంపల్లి రాణి సాయికుమార్, వనిత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

SALAM HYDERABAD VOICE OF TELANGANAA
సలాం హైదరాబాద్
తెలుగు డిజిటల్ దినపత్రిక
సోమవారం23 మార్చి 2026

# మక్కల కొనుగోలుకు ₹5 వేల కోట్లు ఉ కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు కూరగాయల చిరు సంచులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ కర్మాగారానికి వెళుతున్న రైతుల బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 23 వేల ఎకరాల్లో కూరగాయల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. జగిత్యాల రైతు బజార్‌కు పక్క జిల్లాల నుంచీ కూడా రైతులు, దళారులు రావడం వల్ల అది ఒక బ్రాండ్‌గా మారిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నర్మెట్టలో ఆయిల్ ఫామ్ కర్మాగారం ప్రారంభం కానుందని తెలిపారు. రైతులకు ఒక ఎకరా వరకు రైతు భరోసా నిధులు విడుదల కానున్నాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు టన్నుకు ₹21 వేల మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. దేశంలో భారీగా ఫామ్ ఆయిల్ దిగుమతులు జరుగుతున్న నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం అవసరమని అన్నారు. జగిత్యాల జిల్లాలో 35 వేల ఎకరాల్లో మక్క జొన్న సాగు జరిగిందని, మక్కల కొనుగోలుకు ప్రభుత్వం ₹5 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ దాదాపు ₹10 వేల కోట్ల నష్టాల్లో ఉందని పేర్కొన్నారు. రైతులు డిమాండ్ ఉన్న పంటల




వైపు దృష్టి సారించాలని సూచించారు. కోతుల బెడద తక్కువగా ఉండే ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు మొగ్గు చూపాలని సూచిస్తూ, తాను కూడా తన వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ₹9 కోట్ల వ్యయంతో వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ త్వరలో ప్రారంభం కానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, రైతు నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, సమిండ్ల శ్రీనివాస్, రౌతు గంగాధర్, గోడిసెల గంగాధర్, బాల ముకుందం, మహేష్, నారాయణ రెడ్డి, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం -ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు

గిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సిరికొండ గ్రామ సర్పంచ్ పంచిత ధర్మరాజు ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పంచిత ధర్మరాజు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందేలా మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.

రాచరికం, బ్రిటిష్ పాలనలో అణగారిన వర్గాలు ఎదుర్కొన్న అన్యాయాలను తొలగించేందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో గొప్ప విలువలను పొందుపరిచారని తెలిపారు. సమాజంలో ఐక్యత ఎంతో అవసరమని, బహుజనులు విభేదాలకు లోనవకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, యువత ఆయన ఆలోచనలను అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. ప్రతి ఆదివారం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.



డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే విలువలను ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు.

విద్య ద్వారా బడుగు వర్గాలు అభివృద్ధి సాధించాలని అంబేద్కర్ ఎప్పటికప్పుడు ప్రోత్సహించారని, ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

మహిళల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. సమాజంలో సమానత్వం, సోదరభావం నెలకొల్పడం ద్వారా ఆయన ఆశయాలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య (మట్టిపూలు పత్రిక సంపాదకులు), ఆనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి ఎడిటర్), మానాల కిషన్ (జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ అధ్యక్షులు), కాయతి శ్రీనివాస్ (జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు), పులి గోవర్ధన్ (బరిసె కళావేదిక అధ్యక్షులు), కంటె అంజయ్య (పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి), బొల్లంపల్లి సంపత్ కుమార్ (బీఎస్పీ జిల్లా అధ్యక్షులు), ముద్దమల్ల ఆనంద్, ప్రవీణ్ కుమార్ (అల్ ఇండియా దళిత క్రిస్టియన్ సంఘం నాయకులు)తో పాటు దాసరి లక్ష్మణ్, బొల్లం రమేష్, సుంకరిపల్లి అశోక్, రుద్ర మనోహర్, దుర్గం మోహన్, బొట్ల విజయ్ రతన్, సంకె మహేష్, దుమాల గంగాధర్, గజ్జెల రాజు, మోకెనపల్లి తిరుపతి, ముద్దమల్ల గంగాధర్, తూము పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నెపంతో కొనసాగుతున్న మారణహోమం.. మూల్యం చెల్లించుకుంటున్న యావత్ ప్రపంచం..!

మనం.. (భారతీయులు మాత్రమే కాదు) కోరుకున్నది కాదు. అయినా సరే అందరం మూల్యం చెల్లించుకుంటున్నాం. 'కరోనా'ను మించిన ఒక విపత్కర సంక్షోభంలోకి మెల్లమెల్లగా అడుగుపెడుతున్నాం. గ్లోబలైజేషన్ కారణంగా ప్రపంచంలో ఏ మూల ఏం జరిగినా దాని ప్రభావం, పర్యవసానాలను యావత్ ప్రపంచం ఎదుర్కోవాల్సి వస్తోంది. మనం.. (భారతీయులు మాత్రమే కాదు) కోరుకున్నది కాదు. అయినా సరే అందరం మూల్యం చెల్లించుకుంటున్నాం. 'కరోనా'ను మించిన ఒక విపత్కర సంక్షోభంలోకి మెల్లమెల్లగా అడుగుపెడుతున్నాం. గ్లోబలైజేషన్ కారణంగా ప్రపంచంలో ఏ మూల ఏం జరిగినా దాని ప్రభావం, పర్యవసానాలను యావత్ ప్రపంచం ఎదుర్కోవాల్సి వస్తోంది.

మొన్నటి ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ప్రపంచ 'గోధుమ పాత్ర'గా పేరుగాంచిన ఉక్రెయిన్ ఉ రష్యా ప్రాంతం నుంచి ఆహారధాన్యాల ఉత్పత్తిపై ప్రభావం పడింది. గోధుమ దిగుమతులపై ఆధారపడ్డ ప్రపంచ దేశాలు ప్రభావితమయ్యాయి. రష్యాపై ఆంక్షలు విధించి.. ఆ దేశం నుంచి చమురు, సహజవాయువు దిగుమతులపై ఆధారపడ్డ యూరోపియన్ సమాజం ప్రభావితమైంది. ఈ సంక్షోభంలో వైద్య విద్య కోసం ఉక్రెయిన్ వెళ్లిన భారతీయులు ప్రభావితమయ్యారు. రష్యా నుంచి చవక ధరకు చమురు కొని భారతదేశం సంక్షోభంలో అవకాశాన్ని వెతుక్కుంది.



కానీ తాజా ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం సృష్టిస్తున్న సంక్షోభం ఎలాంటి అవకాశాన్ని సృష్టించే పరిస్థితి నాకైతే కనిపించడం లేదు. భారతదేశ అవసరాలు తీర్చే చమురులో 88% వరకు దిగుమతులపైనే ఆధారపడ్డ మన దేశం ఇప్పటికే గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తుల కొరత ప్రభావాన్ని ఎదుర్కొంటోంది. వీటిపై ఆధారపడ్డ అనేక రంగాలు ఇప్పటికే ప్రభావితమయ్యాయి. కమర్షియల్ గ్యాస్ ఆధారిత పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఆ పరిశ్రమలపై ఆధారపడ్డ కార్మికులు ఇంటి బాట (=వజవతీంవ వీఱస్త్రతీశ్రీఱశీఅ) పట్టారు. సంక్షోభాన్ని కాసుల వేటగా మార్చుకునే కక్కుర్తితో బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ.. గ్యాస్ సిలిండర్లను 4-5 రెట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఫలితంగా చిన్న చిన్న బడ్డీ కొట్ల నుంచి స్టార్ హోటళ్ల వరకు ప్రభావితమై.. యావత్ ఆతిథ్య రంగమే దెబ్బతింటోంది.

'చమురు' కొరత దాని ధరను పెంచుతుంది. ఇప్పటికే ఇరుగు పొరుగు ఆసియా దేశాల్లో వాటి ధరలు బాగా పెరిగిపోయాయి. భారత్‌లోనూ 'పెంపు' అనివార్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రీమియం పెట్రోల్, కమర్షియల్ డీజిల్ ధరలు పెరిగాయి. ఇక సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మాత్రమే మిగిలింది. ఈ ధరల పెరుగుదలతో సరకు రవాణా ధరలు పెరుగుతాయి. ఓవరాల్ ద్రవ్యోల్బణం పెరుగుతుంది. సామాన్యుడి ఆదాయం పెరగకపోగా.. దెబ్బతిన్న రంగాల్లో పనిచేస్తున్నవారైతేఉపాధి కోల్పోవాల్సి వస్తుంది.

ప్రపంచ చమురు అవసరాలు తీర్చే గల్ఫ్ దేశాల్లోని చమురు, సహజవాయు క్షేత్రాలు దాడులకు గురవుతున్నాయి. ఒకవేళ యుద్ధం పూర్తిగా ఆగిపోయినా.. గల్ఫ్ దేశాల చమురు, సహజవాయువు ఉత్పత్తి సాధారణ స్థితికి చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. అంటే మనం దీర్ఘకాలిక ప్రభావానికి గురవ్వక తప్పదు అనిపిస్తోంది. ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేసుకోవడం, పరిస్థితులకు తగినట్టు జాగ్రత్తపడడం (3 చేపల కథలో 'సుమతి'లా.. లేదంటే కనీసం 'కాలమతిలా వ్యవహరించడం) ఉత్తమం.

# కోరుట్లలో మున్నూరుకాపు ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం





కోరుట్ల పట్టణంలో పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన మున్నూరుకాపు సర్పంచులు, ఉప సర్పంచులు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు అలాగే వివిధ నామినేటెడ్ పదవులకు నియమితులైన రైతు బిడ్డలను ఈ సందర్భంగా సత్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, పట్టణ పురోగతిలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

ఈ సన్మాన కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, మున్నూరుకాపు సమాజ ఐక్యతను ప్రతిబింబించింది. పాల్గొన్నవారు పరస్పరం అభినందనలు తెలుపుతూ, సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సంకల్పించారు.

# రీల్ తీద్దామని పిలిచి తోటి విద్యార్థిని అత్యంత పాశవికంగా హతమార్చిన మైనర్ బాలురు.. !

బీహార్‌లో దిగ్భ్రాంతికరమైన కేసు వెలుగులోకి వచ్చింది. ఖగారియా జిల్లాలో ఒక మైనర్ బాలుడు అత్యంత పాశవికంగా హత్యకు గురయ్యాడు. న బెల్దార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సక్రోహర్ పంచాయతీలో జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఇద్దరు మైనర్ స్నేహితులు తమ స్నేహితుడిని సోషల్ మీడియా రీల్ తీస్తామనే నెపంతో ఇంటి బయటకు రప్పించి, అతని చేతులు, కాళ్లు కట్టేసి హత్య చేశారు. బీహార్‌లో దిగ్భ్రాంతికరమైన కేసు వెలుగులోకి వచ్చింది. ఖగారియా జిల్లాలో ఒక మైనర్ బాలుడు అత్యంత పాశవికంగా హత్యకు గురయ్యాడు. న బెల్దార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సక్రోహర్ పంచాయతీలో జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఇద్దరు మైనర్ స్నేహితులు తమ స్నేహితుడిని సోషల్ మీడియా రీల్ తీస్తామనే నెపంతో ఇంటి బయటకు రప్పించి, అతని చేతులు, కాళ్లు కట్టేసి హత్య చేశారు. ఈ ఘటన ఆ ప్రాంతమంతటా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాత కక్షల కారణంగా, ఆ ఇద్దరు స్నేహితులు మొదట ఆ యువకుడిని బయటకు పిలిచి, అతని చేతులు, కాళ్లు కట్టేశారు. అనంతరం అతడిని పలుమార్లు కత్తితో పొడిచి చంపారు. అనంతరం మృతదేహాన్ని బయటపడకుండా దాచిపెట్టారు. ఈ ఘటన ఆ ప్రాంతమంతటా తీవ్ర కలకలం రేపింది. పాత కక్షల కారణంగా అతని స్నేహితులు ప్రతీకారం తీర్చుకోవడానికి ఈ ఘోరమైన కృత్యానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. 8వ, 9వ తరగతి చదువుతున్న ఇద్దరు అనుమానితులను అరెస్టు చేసి, ప్రస్తుతం వారిని విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

మార్చి 19వ తేదీ సాయంత్రం, హిమాంశు అనే కుర్రాడు పాఠశాల నుండి తిరిగి వచ్చి ఇంటి బయట ఆడుకుంటున్నాడు. ఆ తర్వాత అతను కనిపించకుండా పోయాడు. రాత్రి పొద్దుపోయినా అతను ఇంటికి తిరిగి రాకపోవడంతో, అతని తల్లి బెల్దార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విస్తృతమైన గాలించిన తర్వాత, సమీపంలోని గ్రామ అడవిలో మృతుడి మృతదేహం లభ్యమైంది. శరీరంపై అనేక గాయాలు స్పష్టంగా కనిపించాయి. కొన్ని రోజుల క్రితం, హిమాంశు ఇచ్చిన సమాచారం ఆధారంగా అతని ఇద్దరు స్నేహితులు ఒక దొంగతనం కేసులో పట్టుబడ్డారని స్థానికులు తెలిపారు. ఆ తర్వాత, పంచాయతీ వారిని శిక్షించడంతో, వారిద్దరూ ఆగ్రహానికి గురయ్యారు.

కొద్ది రోజులకే హిమాంశు దారుణ హత్యకు గురయ్యాడు. ఆ ముగ్గురూ తరచుగా రీల్స్ తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారు. రీల్స్ తీస్తామన్న నెపంతో అతడిని బయటకు పిలిచి హత్య చేశారు. పోలీసుల విచారణలో అతని స్నేహితులు ఈ విషయాన్ని వెల్లడించారు. హత్యకు ఉపయోగించిన కత్తి, ఒక బ్రాస్‌లెట్, ఒక మొబైల్ ఫోన్, అనేక ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి శరీరం, మెడపై పలు గాయాలు ఉన్నాయి. అనంతరం పోలీసులు ఇద్దరు మైనర్ స్నేహితులను విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు. ఈ ఘటనకు సంబంధించిన ప్రతి కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, దానికి అనుగుణంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్టేషన్ ఇన్‌చార్జ్ తెలిపారు.

# మారుతున్న భారత రక్షణ వ్యూహం.. సైన్యంలో చేరిన మరో 'ఈగిల్' టీమ్.

ఆధునిక యుద్ధంలో సరికొత్త గేమ్ ఛేంజర్‌గా డ్రోన్లు ఆవిర్భవిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నుంచి పశ్చిమ ఆసియా ఘర్షణల వరకు, యుద్ధంలో డ్రోన్లు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మారుతున్న యుద్ధ స్వరూపాన్ని గుర్తించిన భారత సైన్యం, తన సైనికులందరినీ డ్రోన్ యోధులుగా తయారు చేస్తోంది. మారుతున్న భారత రక్షణ వ్యూహం.. సైన్యంలో చేరిన మరో 'ఈగిల్' టీమ్.. ఇక శత్రువులకు చుక్కలే! ఆధునిక యుద్ధంలో సరికొత్త గేమ్ ఛేంజర్‌గా డ్రోన్లు ఆవిర్భవిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నుంచి పశ్చిమ ఆసియా ఘర్షణల వరకు, యుద్ధంలో డ్రోన్లు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మారుతున్న యుద్ధ స్వరూపాన్ని గుర్తించిన భారత సైన్యం, తన సైనికులందరినీ డ్రోన్ యోధులుగా తయారు చేస్తోంది. ఈగిల్ ఇన్ ది ఆర్మ్ ప్రతి సైనికుడి చేతిలో ఒక డ్రోన్ విధానాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా ప్రతి సైనికుడు తన సాధారణ ఆయుధంతో పాటు డ్రోన్‌ను కూడా సమర్థవంతంగా ఉపయోగించగలగుతాడు. ఇది భవిష్యత్ యుద్ధంలో సైనికుడి చేతిలో ఒక 'ఈగిల్' (డ్రోన్) ఉండేలా చేస్తుంది. ఇది నిఘా, దాడి, లాజిస్టిక్స్, వైద్య సహాయం వంటి అన్ని రకాల కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది..


అష్ని ప్లాటూన్ డ్రోన్ విభాగం

డ్రోన్ దళంలో భాగంగా ప్రతి పదాతిళ బెటాలియన్‌లో 'అష్ని ప్లాటూన్' (ూంష్త్రఅఱ ూశ్రీa్‌శీశీఅ) అనే ప్రత్యేక డ్రోన్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే సుమారు 380 బెటాలియన్లలో ఈ ప్లాటూన్లు కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ విభాగాలు రికనైసెన్స్ డ్రోన్లు, స్ట్రైక్ డ్రోన్లు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇది యుద్ధభూమిలో భారత సైన్యానికి గణనీయమైన ఆధిక్యతను అందిస్తుంది.

సైనికులందరికీ డ్రోన్ శిక్షణ

ప్రస్తుతం భారత సైన్యం పదాతిదళ యూనిట్లలో ప్రాథమిక డ్రోన్ శిక్షణను పూర్తి చేసింది. ప్రతి సైనికుడు డ్రోన్‌లను నిర్వహించడం, ప్రాథమిక నిర్వహణ వంటి నైపుణ్యాల్లో శిక్షణ పొందుతున్నారు. రెండవ దశలో అధునాతన శిక్షణ జరుగుతోంది. ఇందులో ప్రత్యేక దాడులు, నిఘా, శత్రు డ్రోన్లను నిర్వీర్యం చేసే సాంకేతికతలు ఉన్నాయి. ఇందుకోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రోన్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇండియన్ మిలిటరీ అకాడమీ (×హ్రా, డెహ్రాడూన్), ఇన్ఫాంట్రీ స్కూల్ (మౌల్), ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ (గయా, చెన్నై) వంటి ప్రముఖ సంస్థలలో డ్రోన్ శిక్షణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్టాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

**ఇంద్రకీలాద్రి స్థలపురాణం**

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీక ృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

**దర్శన సమయాలు**

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.

దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు క ృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో క ృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్త ృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ-ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగ ృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# అదిగదిగో శ్రీశైలము



శ్రీశైల క్షేత్రం... శైవక్షేత్రాల్లో తలమానికమైనది. ఆది, మధ్యాంత రహిత పరబ్రహ్మకు పవిత్ర చిహ్నంగా లింగాన్ని పూజించడం సనాతన ధర్మంలోకనిపిస్తుంది. శివుణ్ణి నిగమాగమ పద్ధతుల్లో ఆరాధించే సంప్రదాయంలో లింగార్చనకు విశిష్ట స్థానం ఉంది. అనాది నుంచి రుషులూ, మునులూ శివలింగాన్ని జ్యోతి స్వరూపంగా భావిస్తారు.

**భ్రమరాంబ వెలసిన క్షేత్రం**

మనదేశంలో పన్నెండు జ్యోతిర్లింగ క్షేత్రాలు ఉన్నాయి. 'సౌరాష్ట్రే సోమనాథంచ..' అని ఆరంభమయ్యే శ్లోకంలో 'శ్రీశైలే మల్లికార్జునం' అంటూ భ్రమరాంబికా సతీ హ ృదయేశ్వరుడి ప్రస్తుతి కనిపిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆదిపరాశక్తికి నవమరూపంగా భ్రమరాంబను ఆరాధించడం శాక్తేయులకు పరమ పవిత్రం. అరుణుడనే రాక్షసుడు గాయత్రిని విస్మరించిన ఫలితంగా భ్రమర రథాంక ృతులతో ఆదిశక్తి అతణ్ణి సంహరించిన గాథ ప్రాచుర్యంలో ఉంది. ఆదిశక్తి కొలువుదీరిన పద్దెనిమిది శక్తి పీఠాల్లో భ్రమరాంబ వెలసిన శ్రీశైలానికి ప్రత్యేక స్థానం ఉంది.

**సకల వేదాలకూ మూలాధారం**

జ్యోతిర్లింగ, శక్తి పీఠాలు ఒకే గిరిశ ృంగం మీద వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీశైలం సకల లోకారాధ్యంగా భాసిల్లుతోంది. ఇది వేదాలకు ప్రాణాధారమని ధార్మికులు భావిస్తారు. చతుర్వేదాల్లోనూ యజుర్వేదానిది హ ృదయస్థానమనీ, అందులోని రుద్ర నమక మంత్రాలు ఆ వేదానికే హ ృదయం లాంటివనీ, అందులోని 'నమశ్శివాయ' పంచాక్షరి ఆ నమకానికే హ ృదయమనీ, దానికి ఆత్మలా శోభిల్లే శివనామం సకల వేదాలకూ మూలాధారమనీ వేదవిదులు ప్రవచించారు. అలాంటి శక్తిమంతమైన నామాన్ని అడుగడుగునా స్మరిస్తూ, భక్తులు చేసే శ్రీశైల యాత్ర, వేద దర్శనంతో సమానమని శాస్త్రాలు చెబుతున్నాయి.

**మల్లన్న సన్నిధికి చేరే మార్గం**

లక్షా 47 వేల 456 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో - ఎనిమిది శ ృంగాలతో అలరారే శ్రీశైలంలో- నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలు, చంద్ర కుండ, సూర్యకుండాది పుష్కరిణులు, స్పర్శవేదులైన లతలు, వ ృక్షసంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు ఉన్నాయని ప్రతీతి. గిరుల బారులను దాటి శ్రీశైల మల్లన్న సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదకరం. పౌరాణిక ప్రశస్తికి గుర్తుగా సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు సభక్తికంగా సంస్థాపించిన సద్యోజాతి లింగం, పంచపాడవ లింగాలు పూజలందుకుంటున్నాయి. మరే క్షేత్రానికీ లేని ప్రత్యేకత శ్రీశైల క్షేత్రానికి ఉంది. పూజారంభంలో సంకల్పంలో శ్రీశైల క్షేత్రానికి ఏ దిశలో కూర్చొని తాము భగవదారాధనచేస్తున్నదీ విధిగా పేర్కొనడం ఈ క్షేత్ర ప్రామాణికతకు నిదర్శనం. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ తన చరణ కింకిణుల సవ్వడితో వేదఘోషను స్ఫురింపజేసే క ృష్ణవేణి పాతాళగంగ పేరుతో ఉత్తరవాహినిగా ప్రవహిస్తోందిక్కడ.శ్రీశైలం ఎప్పుడు వెలసిందీ స్పష్టంగా తెలియజేసే ఆధారాల్లేవంటారు. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసాల్లోనూ శ్రీశైల వైభవం స్తుతుల్ని అందుకొంది. సంస్క ృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్ర వర్ణనలున్నాయి. ఆయా భాషల కవులు శ్రీగిరిని కీర్తిస్తూ వ్యోమకేశ, హైమవతుల సంధ్యా సుందర న ృత్యాన్ని సమనోజ్ఞంగా అభివర్ణించారు. అరవై నాలుగు అధ్యాయాలున్న స్కాందపురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది.ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆదిశంకరులు కొంతకాలం ఇక్కడ తపస్సు చేసి, 'శివానంద లహరి'ని రచించి, మల్లికార్జునుడికి పూజాసుమాలు అర్పించారు. భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు.దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే న ృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరిస్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు 'గురు చరిత్ర' చెబుతోంది. ఆ స్వామీజీ తన అవతారాన్ని సైతం ఇక్కడి పాతాళగంగలో పరిసమాప్తి గావించి, కదలీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తభక్తులు విశ్వసిస్తారు.క ృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడనీ, త్రేతా యుగంలో రామ చంద్రుడు రావణుణ్ణి వధించిన తరవాత బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టుకోవడానికి సతీసమేతంగా ఈ క్షేత్రాన్ని దర్శించి, సహస్రలింగాల్ని ప్రతిష్ఠించి, అర్చించాడనీ ప్రతీతి.

# సువర్ణ శోభితం... సత్యదేవుని ఆలయం

**కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం- శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి. 'అన్న'వరాలు ఇచ్చే స్వామిగా, భక్తుల కొంగు బంగారంగా తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ప్రసిద్ధికెక్కింది. సత్యనారాయణస్వామికి కుడిపక్కన ఈశ్వరుడు, ఎడమ పక్కన అనంతలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తారు. ఇక్కడ స్వామివారిని రెండు అంతస్తుల్లో దర్శించుకోవాల్సి ఉంటుంది. మొదటి అంతస్తులో స్వామివారి మూలస్తంభం. పాదాలు దర్శించుకొని.. మెట్లపైగా పైఅంతస్తుకు వెళితే శ్రీసత్యనారాయణస్వామి మహేశ్వరుడు.. అనంతలక్ష్మి అమ్మవారు ఒకే పీఠంపై కనువిందు చేస్తారు. ఇలా ఒకే పీఠంపై శివ-కేశవులు, అమ్మవారు కనిపించే ఆలయం మరెక్కడా లేదు!**



ఇక్కడ రోజూ సుప్రభాత సేవ మొదలు పలు ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రధానంగా వివాహాది శుభకార్యాలకు ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. కొత్తగా పెళ్ళైన దంపతులు తప్పనిసరిగా సత్యదేవ వ్రతం చేయడం తెలుగు ప్రజల సంప్రదాయ. ఈ వ్రత విశిష్టతను పురాణాల్లో సైతం వివరించారు. ఆ మేరకు ఇక్కడ రోజూ సత్యదేవ వ్రతాలు, తిరుమల తరహాలో.. నిత్య కల్యాణాలు జరుగుతుంటాయి.

**క్షేత్ర చరిత్ర/ స్థల పురాణం**

తూర్పు గోదావరి జిల్లా తుని పట్టణానికి సుమారు 15 కి.మీ.ల దూరంలోని రత్నగిరి పర్వతంపై 1891-ఖర నామ సంవత్సరంలో శ్రావణ శుద్ధ విదియ రోజున ఒక అంకుడు చెట్టు కింద తాను వెలుస్తానని సమీపంలోని గోర్స దివాణం జమీందార్ రాజా ఇనుగంటి వెంకట రామరాయలకు శ్రీసత్యనారాయణస్వామి స్వయంగా కలలో కనిపించి చెప్పారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆ రాజా తమ గ్రామపెద్దలకు వివరించగా.. అంతా కలిసి స్వామి విగ్రహాల కోసం వెతికారు. కలలో చెప్పినట్లుగా అంకుడు చెట్టు వద్ద శ్రీసత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు దొరికాయి. తాత్కాలికంగా అక్కడ పందిరి వేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆ తర్వాత ప్రధానాలయం నిర్మించారు. మరోసారి జీర్ణోద్ధరణ చేసి ఇప్పుడున్న ఆలయాన్ని, రాజగోపురాన్ని నిర్మించారు.

**దర్శన వేళలు**

ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సర్వదర్శనాలు ఉంటాయి. ఈ సమయంలో భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. ఇక్కడ స్వామివారి దర్శనం అందరికీ ఉచితమే. దర్శన సమయంలో విరామం: రోజూ స్వామివారికి మహానివేదన కోసం... మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 30 నిమిషాల పాటు దర్శనాలు ఆపేస్తారు. నివేదన అనంతరం మళ్లీ కొనసాగిస్తారు.

**ప్రత్యేక పూజలు, టికెట్ల వివరాలు**

ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు.

సాధారణ వ్రతమైతే రూ. 150, ప్రత్యేక వ్రతమైతే రూ.300, ధ్వజస్తంభం వద్ద చేసేందుకు రూ. 700, విశిష్ట వ్రతమైతే.. రూ. 1500 చొప్పున రుసుం చెల్లించాలి

వ్రతం చేయించుకునే భక్తులు కొబ్బరికాయలు, అరటిపళ్లు తీసుకొస్తే సరిపోతుంది. మిగతా పూజా సామగ్రి ప్రసాదం, స్వామివారి రూపు, పసుపు, కుంకుమ, తమలపాకులు తదితర పూజా సామగ్రిని దేవస్థానమే సమకూర్చుతుంది. వ్రతకర్తలైన భార్యాభర్తలతో పాటు వారి పిల్లల్ని అనుమతిస్తారు.

విశేషాంశాలు.. పరిసరాల్లోని ఉపాలయాలు: కొండదిగువన ఘాట్‌రోడ్డు ప్రారంభంలో గ్రామ దేవత శ్రీ నేరేళ్లమ్మ తల్లి ఆలయం, తొలిమెట్టు వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, కొండపైకి వచ్చే మెట్ల మార్గం మధ్యలో వనదుర్గ అమ్మవారి ఆలయం, రత్నగిరి కొండపై క్షేత్రపాలకుడు శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయం ఉన్నాయి. అన్నింటిలో దర్శనం ఉచితం. అలాగే ఇక్కడున్న పంపా జలాశయంలో నౌకా విహారం... ఫలభా యంత్ర(సన్ డయల్) సందర్శన పర్యాటకుల్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. అన్నవరం సత్యదేవుని ప్రసాదానికి విశేష ప్రాధాన్యం ఉంది. దూరప్రాంత భక్తులు ప్రత్యేకంగా ఈ ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో తమ బంధువులు... సన్నిహితుల కోసమని తీసుకెళ్తుంటారు.అన్నవరం శ్రీ సత్యదేవునికి నిర్వహించే నిత్యపూజల సమయాలు:లి రోజూ తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ

మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన

సాయంత్రం గంటలకు ధూపసేవ

రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకూ దర్బారు సేవ

రాత్రి 8.30 గంటల నుంచి 9 గంటల వరకూ ఏకాంత సేవ

పూజల్లో పాల్గొనేందుకు రుసుముల వివరాలు:లి పౌర్ణమికి నిర్వహించే ప్రత్యంగిర హోమంలో పాల్గొనేందుకు రూ.558

ు, అమ్మవార్ల దర్శనానంతరం ఘనాపాఠీల ఆశీర్వచనానికి రూ. 558

పవళింపుసేవలో పాల్గొనేందుకు.. రూ. 50

స్వామివారి శాశ్వత కల్యాణం(పదేళ్లు మాత్రమే) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 10వేలు

లి శ్రీ స్వామివారి వ్రతం(పదేళ్లు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 7 వేలు

స్వామివారి శాశ్వత నిత్యపూజ(పదేళ్లకు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 500

ఆలయ మూర్తులకు నిర్వహించే ఇతర సేవలు:రోజూ ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకూ శ్రీ స్వామివారికి నిత్యకల్యాణం జరుగుతుంది. ఇందులో పాల్గొనదల్చిన భక్తులు రూ. 1,000 రుసుం చెల్లించాలి. ఆ మేరకు దేవస్థానమే పూజాసామగ్రి సమకూరుస్తుంది. అనంతరం కల్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి కండువా, జాకెట్టు ముక్క, ప్రసాదం, బంగీ ప్రసాదం అందజేస్తారు.

శ్రీ స్వామివారి మూలవరులకు అభిషేకం(ప్రతి నెలా ముఖ నక్షత్రం రోజున)రూ. 3,000 టిక్కెట్‌పై అనుమతిస్తారు.

రత్నగిరిపై సప్త గోపూజ నిత్యం జరుగుతుంది. రూ. 116 రుసుం చెల్లించాలి.

శ్రీ సత్యనారాయణస్వామివారి మూలవరులకు స్వర్ణపుష్పార్చన. 108 బంగారు పుష్పాలతో పూజచేసి ప్రసాదం అందిస్తారు. దీనికి రూ. 3 వేలు రుసుముగా చెల్లించాలి.

ఉపాలయాల్లో నిర్వహించే పూజలు: ప్రతి శుక్రవారం రత్నగిరిపై ఉన్న వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు ఒక్కొక్కరికి రూ. 558 చెల్లించాలి.

ప్రత్యేక రోజుల్లో విశిష్ట పూజలు: చైత్రశుద్ధ పాడ్యమి పంచాంగ శ్రవణం, చైత్రశుద్ధ అష్టమి నుంచి బహుళ పాడ్యమి వరకూ శ్రీరామనవమి కల్యాణ ఉత్సవాలు జరుగుతాయి.